ఎడిటర్ :
మంచె శరత్ చంద్ర

సంపుటి : 13
సంచిక : 193

పేజీలు : 5 వెల రూ. 2/-

ఆదివారం
20 జూలై 2025


PUBLISHED FROM :
HYDERABAD

AM న్యూస్
ప్రతిదినం ప్రత్యేకం
www.amnews7.com




# భారత్, పాక్ ఘర్షణలో 5 జెట్లు కూలాయ్: ట్రంప్

- మోదీ సమాధానం చెప్పాలి: కాంగ్రెస్



2 లో

# బలహీనవర్గాల సంక్షేమానికే.. కులసర్వే

- అది డేటా మాత్రమే కాదు.. తెలంగాణకు మెగాహెల్త్ చెకప్
- అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు
- నిపుణుల కమిటీ నివేదికపై మంత్రిమండలిలో చర్చిస్తాం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి
- సీఎంకు సర్వే నివేదిక అందించిన స్వతంత్ర నిపుణుల కమిటీ

2 లో



# ఓఆర్ఆర్ వెలుపలికి కాలుష్యకారక పరిశ్రమలు

- మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో భట్టి ఆదేశాలు
- సమావేశంలో పాల్గొన్న జూపల్లి కృష్ణారావు, శ్రీధర్‌బాబు, భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి..



2 లో

# మూడు రోజులు భారీ వర్షాలు..

- వెల్లడించిన వాతావరణశాఖ



2 లో

# మౌనంగా ఉన్నానని బలహీనుడిగా భావించొద్దు

- హుజూరాబాద్ నియోజకవర్గంలో అన్ని స్థానాల్లో మావాళ్లే పోటీ చేస్తారు
- సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాలు చేస్తే ఊరుకోను
- ఎంపీ ఈటల రాజేందర్ ఘాటు వ్యాఖ్యలు



2 లో

# నేడే లాల్ దర్వాజ బోనాలు

- లక్షలాదిగా తరలిరానున్న భక్తులు
- ఆలయ పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు
- అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పోలీసుల పటిష్ట బందోబస్తు
- సోమవారం కనులపండువగా సాగనున్న ఘటాల ఊరేగింపు

2 లో



# బలహీనవర్గాల సంక్షేమానికే... కులసర్వే

ఏఎం న్యూస్ / హైదరాబాద్ :
రాష్ట్రంలో చేపట్టిన సామాజిక, ఆర్థిక, రాజకీయ కులసర్వే కేవలం డేటా కాదని, తెలంగాణకు నిర్వహించిన మెగా హెల్త్‌చెకప్ అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని బలహీనవర్గాల అభ్యున్నతికి, సామాజిక న్యాయాన్ని అమలు చేసేందుకు ఈ నివేదిక ఉపయోగపడుతుందన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కుల సర్వే విజయవంతంగా పూర్తి చేశామని వెల్లడించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. కులగణన నివేదికను అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం నియమించిన స్వతంత్ర నిపుణుల కమిటీ 300 పేజీలతో కూడిన వివరణాత్మక నివేదికను శనివారం మర్రి చెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి సంస్థలో జరిగిన సమావేశంలో సీఎంకు అందజేసింది. కమిటీ ఛైర్‌పర్సన్ జస్టిస్ సుదర్శన్‌రెడ్డి, సభ్యులు కంచ ఐలయ్య, హిమాన్షు, డాక్టర్ సుఖదేవ్ తొరాట్, నిఖిల్‌డే, భాంగ్యభూక్య, పురుషోత్తంరెడ్డి, ప్రవీణ్ చక్రవర్తి, కమిటీ కార్యదర్శి అనుదీప్ దురిశెట్టి సమావేశమయ్యారు.
డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు పొన్నం, ఉత్తమ్, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్, సీఎం సలహాదారు వేంనరేందర్‌రెడ్డి, ఎంపీ మల్లు రవి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ముఖ్యకార్యదర్శి వి.శేషాద్రి, ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, బీసీ సంక్షేమశాఖ కార్యదర్శి ఇ.శ్రీధర్, గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి ఎ.శరత్ పాల్గొన్నారు. సర్వే శాస్త్రీయంగా, సమగ్రంగా, వాస్తవికంగా ఉందని నిపుణుల కమిటీ అభిప్రాయపడింది. సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. నిపుణుల కమిటీ సమర్పించిన నివేదికలోని అంశాలు, సూచనలు మంత్రిమండలిలో చర్చించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. సామాజిక న్యాయం, అన్నివర్గాల సాధికారత లక్ష్యంగా దేశంలోని తొలిసారిగా సామాజిక, ఆర్థిక, కులసర్వే నిర్వహించామన్నారు. రాష్ట్రంలో పట్టణాలు, గ్రామాల మధ్య వ్యత్యాసాలు, కారణాలపై నిపుణుల కమిటీ అధ్యయనంచేయాలన్నారు. ప్రజావసరాలు గుర్తించి సరైన సూచనలివ్వాలని కమిటీనికోరుతున్నానని పేర్కొన్నారు.
సర్వే విశ్లేషణ ఆధారంగా వనరులు అందిస్తాం: డిప్యూటీ సీఎం




రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన కులసర్వే విశ్లేషణ ఈ దేశ దిశను మార్చుతుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. "సర్వే నివేదికపై స్వతంత్ర నిపుణులు చేసిన అధ్యయనం చరిత్రాత్మకమైనది. ప్రపంచవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లోని ప్రముఖులు, వివాదరహితుల్ని సభ్యులుగా నియమించాం. ఈ విశ్లేషణ ఆధారంగా సంపద, వనరులు ఇంకా అందని వర్గాలకు అవన్నీ చేరవేస్తాం. భారత్ జోడో యాత్రలో రాహుల్ ఇచ్చిన మాట మేరకు మా ప్రభుత్వం కులసర్వే చేపట్టింది. దీనిపై మంత్రిమండలిలో చర్చించి విజయవంతంగా సర్వేను ముగించాం. అసెంబ్లీలోనూ ఈ కులసర్వేపై ప్రశ్నలు అడిగారు తప్ప... లోపాలున్నాయని ఎవరూ చెప్పలేదు. అణగారిన వర్గాలకు ప్రయోజనం చేయాలన్న బాధ్యతతో చేసిన సర్వే విజయవంతమైంది" అని పేర్కొన్నారు.
సర్వే జరిగిందిలా..
మొదటిదశలో 2024 నవంబరు 6 నుంచి డిసెంబరు 25 వరకు 50 రోజుల పాటు సర్వే నిర్వహించింది. జనాభా వివరాల కోసం జిల్లాలోని ప్రతి 150 కుటుంబాలను ఒకబ్లాక్‌గా పేర్కొని, ఆ బ్లాక్‌కు ఒక ఎన్యుమరేటర్‌ను.. ఇలా 10 మంది ఎన్యుమరేటర్లకు ఒక సూపర్‌వైజర్‌ను నియమించింది. తొలివిడతలో 96.9 శాతం కుటుంబాలను సర్వే చేసి, ఆ వివరాలను 36 రోజుల్లో డేటా ఎంట్రీ చేసింది. వివిధ కారణాలతో తొలిదశలో పాల్గొనని కుటుంబాలకు ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు మరోసారి అవకాశం కల్పించింది. సర్వేను పూర్తిచేసి ఆ నివేదికను శాసనసభకు అందజేసింది. సర్వే ఫలితాలు అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో 11 మంది సభ్యులతో స్వతంత్ర వర్కింగ్ గ్రూపు ఏర్పాటు చేసి, వివరణాత్మక నివేదిక ఇవ్వాలని సూచించింది. ఈ కమిటీ సమావేశాలు నిర్వహించి, డేటా సమీకరించిన విధానం సమగ్రంగా ఉందని అభిప్రాయపడింది. ప్రభుత్వ విధానాల రూపకల్పనతో పాటు ప్రస్తుతం అమల్లోని విధానాలు మెరుగుపరిచేందుకు, సామాజిక న్యాయం సాధికారతతో పాటు వెనుకబడిన వర్గాల అభివృద్ధికి సహాయపడుతుందని స్వతంత్ర నిపుణుల కమిటీ పేర్కొంది.

## హామీల అమలుతో రేవంత్ సత్తా

### పథకాలను గట్టెక్కించే యత్నం

### సత్తా చాటుకునే నేతగా ప్రయత్నం

హైదరాబాద్,జూలై18:



ఉచిత బస్సు వచ్చింది. రుణామాఫీ జరిగింది. కొత్త రేషన్ కార్డులు వచ్చాయి. ఇందిరమ్మ ఇళ్లు మొదలయ్యాయి. బిసిల రిజర్వేషన్లకు ఆర్డినెన్స్ తీసుకుని వస్తున్నారు. ఇలా ఒక్కో పథకాన్ని గట్టెక్కించేందుకు అధికార కాంగ్రెస్ బలాన్ని సమీకరించుకుంటోంది. ఇచ్చిన హామీల కోసం నానా తంటాలు పడుతోంది. ఎందుకంటే కెసిఆర్ పాలనలో లక్షల కోట్లు అప్పులు చేసి పెట్టిపోయారు. వాటి వడ్డీలు మోయలేని భారంగా మారాయి. వాటిని తీర్చుకుంటూనే ముందుకు సాగాలి. సకాలంలో జీతాలు ఇవ్వాలి. సకాలంలో పెన్షన్లు ఇవ్వాలి. ఇవన్నీ ఓ విషమ పరీక్షగానే చూడాలి. అయితే ఇవన్నీ కాంగ్రెస్‌కు ఎక్కడ మంచి పేరు తెచ్చి పెడతాయో..స్థానిక ఎన్నికల్లో తమకు పరాభవం తప్పదేమో అన్న భయం ఇప్పుడు బిఆర్‌ఎస్‌లో ఆవరించింది. అందుకే బిఆర్‌ఎస్ నేతలు గగ్గోలు పెడుతున్నారు. చంద్రబాబుతో కుమ్మక్కయ్యారని అంటున్నారు. బనకచర్లతో తెలంగాణ వట్టిపోతుందని బాదుకుంటున్నారు. ఇలా రోజుకొక డ్రామాతో బిఆర్‌ఎస్ నేతలు ప్రజల ముందుకు వస్తున్నారు. రుణమాఫీ పూర్తిగా చేయలేదని కొందరికే అందిందని, అందరికీ అమలు కాలేదని అంటున్నారు. రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ప్రకటించి పారిపోయారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం అసాధ్యమని, ఈ విషయంలో రేవంత్ రెడ్డి యూటర్న్ తీసుకుంటారని బిఆర్‌ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావులు బలంగా నమ్మారు. అందుకే రాజీనామా అంటూ డ్రామాలకు తెరలేపారు. ఎన్ని మార్గదర్శకాలు పెట్టి ఫిల్టర్ చేసినా సరే అమలు అసాధ్యమని అనుకున్నారు. ఎందుకంటే బీఆర్‌ఎస్ హయాంలో రూ. లక్ష రుణమాఫీ చేయడానికి కేసీఆర్ ఐదేళ్లు తంటాలు పడ్డారు. అయినా పూర్తిగా రుణమాఫీ చేయకుండానే ఎన్నికలకు వెళ్లారు. కేసీఆర్ వల్ల కానిది రేవంత్‌రెడ్డి వల్ల అవుతుందా అన్న లెక్కలు వేసుకున్నారు. ఇప్పుడు రుణమాఫీ అమలు చేయడంతో ఆ ఇద్దరు ఆందోళన చెందారు. అందుకే కొత్త రాగాలతో విమర్శలకు దిగుతున్నారు. మార్గదర్శకాలు సరిగా లేవని, అందరు రైతులకు అందలేదని, ఇంకా పలు కారణాలతో తమ సహజసిద్దమైన ధోరణిలో విమర్శలను సంధించారు. ఒక మంచిపని చేస్తుంటే అభినందించాలి. లోటుపాట్లు ఉంటే చర్చించాలి. సహేతుకమైన సలహాలు ఇవ్వాలి. కానీ విపక్షమంటే విమర్శించడం అన్న పద్దతిలో బిఆర్‌ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారు. అయినా రేవంత్ రెడ్డి మాత్రం.. రెండు లక్షల రుణమాఫీని ఆగస్టు పదిహేనో తేదీలోపు చేస్తామని హామీ ఇచ్చారు. ఆ మేరకు అమలు చేసారు. కుటుంబాన్ని యూనిట్ గా తీసుకున్నప్పటికీ.. ఆ కుటుంబాల ప్రాతిపదకిగా రేషన్ కార్డులను జారీ చేస్తున్నారు. మెజార్టీ రైతుల్లో .. రైతు కుటుంబాల్లో రేవంత్ రెడ్డికి సానుకూలత పెరుగుతుందని చెప్పాలి. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టు కునే దిశగా కీలక అడుగులు వేస్తున్నారు. ఆర్థిక పరమైన సమస్యను సులువుగానే అధిగమిస్తున్నారు. రుణమాఫీ చేయలేని బీఆర్‌ఎస్, బీజేపీ చెబుతూ వచ్చాయి. ఇప్పుడు అర్హుల్ని తగ్గించేశారని విమర్శలు గుప్పిస్తున్నారు. ధనవంతులకు రుణమాఫీ చేయకపోయినా వచ్చే వ్యతిరేకత ఏమీ ఉండదు. కానీ.. అర్హులైన వారికి అన్యాయం జరగనివ్వబోమని కాంగ్రెస్ సర్కార్ చెబుతోంది. మొత్తంగా అనేక సమస్యల మధ్య రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా రుణమాఫీ అమలుతో సమర్థత చాటుకున్నారు.అప్పుల రాష్ట్రంగా ఉన్న తెలంగాణను గాడిలో పెట్టేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని మంత్రివర్గం నిరంతరం కృషి చేస్తోంది. సంక్షేమ పథకాలకు ముందస్తు ప్రణాళికతో నిధులు సమకూరుస్తోంది.

## సైబర్ క్రైమ్స్ పై ఉక్కుపాదం

### చట్టాలకు మరింత పదును

### వచ్చే అసెంబ్లీలో చట్ట సవరణ బిల్లు

### డిప్యూటీ స్పీకర్ కె. రఘురామకృష్ణ రాజు

**అమరావతి:**
సైబర్ క్రైమ్స్ పై ఉక్కుపాదం మోపే విధంగా ప్రస్తుతం ఉన్న చట్టానికి మరింత పదును పెట్టే విధంగా వచ్చే శాసన సభా సమావేశాల్లో చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు- ఆంధ్రప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ అభిప్రాయ పడుతున్నట్లు ఆ కమిటీ చైర్మన్ మరియు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ- స్పీకర్ కె. రఘురామకృష్ణ రాజు తెలిపారు. పటిష్టమైన చట్ట రూపకల్పనకు హోం, ఐటి శాఖ కార్యదర్శులతో నేడు జరిగిన ఆంధప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ- సమావేశంలో సమగ్రంగా చర్చించడం జరిగిదని ఆయన తెలిపారు. శుక్రవారం రాష్ట్ర శాసన సభ భవనంలోని తమ ఛాంబరులో కమిటీ- సభ్యులు అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, విశాఖపట్నం ఉత్తర ఎమ్మెల్యే పి విష్ణు కుమార్ రాజు మరియు చిత్తూరు శాసన సభ్యులు గురజాల జగన్మోహన్ తో కలసి ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుచున్న సైబర్ -కై-మ్స్ నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికే పలు ఆదేశాలు జారి చేయడం జరిగిందని, వారి ఆదేశాల మేరకు ఈ అంశంపై ఆంధప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ- కూడా ప్రత్యేక దృష్టి సారించినట్లు- తెలిపారు. బెట్టింగ్ యాప్స్, లోన్ యాప్స్ వల్ల రాష్ట్రంలోని ఎంతోమంది అమాయకులు మోసపోతున్నారని, వీటికి సంబందించి కేవలం 4 శాతం కేసులు మాత్రమే రిజిస్టరు అయ్యాయని, మొత్తం రూ.960 కోట్లు- మేర మోసం జరిగిందని, ఇందులో రూ.300 కోట్ల వరకూ రికవరీ చేయడం జరిగిందని గత ఏడాది నివేదికలు వెల్లడిచేస్తున్నట్లు- ఆయన తెలిపారు. ఈ లెక్కన ఏడాది దాదాపు రూ.30 వేల కోట్ల వరకూ సైబర్ క్రైమ్ మోసాలు జరుగుచున్నట్లు- ఆయన తెలిపారు. మోస పూరిత యాప్స్ ను రూపొందించే వారిపై మరియు సిస్టమ్స్ లో వాటిని లోడ్ చేసేవారిపై కేసులు పెట్టే అవకాశం ప్రస్తుతం ఉన్న చట్టం ప్రకారం లేదని, అయితే ఆ చట్టానికి సవరణ చేయడం ద్వారా గ్రాస్ రూట్ లెవెవ్ లో క్రైమ్ సిండికేట్ మొత్తాన్ని నియంత్రించే విధంగా నూతన చట్టాన్ని తీసుకురానున్నామన్నారు. ఇందుకు సంబందించి సమగ్రమైన నివేదికను తమ కమిటీ- త్వరలో శాసన సభ స్పీకర్ కు నివేదిదించనున్నట్లు- ఆయన తెలిపారు. డిజిటల్ అరెస్టు చేసినట్లు- మోసపూరితమైన కాల్స్, సందేశాలు రావడం వల్ల ఎంతో మంది అమాయకులు భయభ్రాంతులకు గురై ఆత్మహత్యలు కూడా చేసుకుంటు-న్న సంఘటనలు సమాజంలో చోటు చేసుకుంటున్నాయన్నారు. అసలు డిజిటల్ అరెస్టు అనే విధానమే లేదని, ఇటువంటి మోసపూరితమైన కాల్స్, సందేశాలకు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఇటు- వంటి మోసాలకు సంబందించిన సమాచారాన్ని 1930 కు వెంటనే ఫిర్యాదు చేసిన-ల్ల÷టెతే తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 40 మంది ఆపరేటర్లు మూడు షిఫ్టుల్లో పనిచేసే విధంగా సి.ఐ.డి. శాఖ కాల్ సెంటర్ ను నిర్వహించడం జరుగుచున్నదని ఆయన తెలిపారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సినీ ప్రముఖులతో పలు మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేయించే అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లనున్నామని, ఏడాది కాలంలో ఈ సైబర్ -కై-మ్స్ ను పూర్తి గా అరికట్టే విధంగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలనేది తమ కమిటీ- యొక్క ప్రధాన ఉద్దేశమని ఆయన తెలిపారు. వాట్సాప్ గవర్నెన్సు కూడా ఎంతో పారదర్శకంగా పనిచేస్తున్నదని, లక్ష్యానికి మించి దాదాపు 10 లక్షల ట్రాన్జాక్షన్స్ ఈ వాట్సాప్ గవర్నెన్సు ద్వారా జరిగాయని, ఈ ఎ÷-లాట్ ఫార్మ్ ద్వారా కూడా సైబర్ -కై-మ్ నేరాల నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపడతామని ఆయన తెలిపారు. ఆంధప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ- సభ్యులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యంగా నాలుగు రకాలైన సైబర్ క్రైమ్స్ ద్వారా ప్రజలను మోసగించడం జరుగుచున్నదన్నారు. తక్కువ వడ్డీ ఋణాల యాప్స్, బెట్టింగ్ యాప్స్, కాల్ సెంటర్ల ద్వారా పోర్ను వీడియోలు, లింకులు పంపించడం మరియు బ్యాంక్ ఓటిపిలను అడగం ద్వారా సైబర్ మోసాలు జరుగుచున్నాయన్నారు. ఇటు- వంటి నేరాలను నియంత్రించేందుకు ప్రభుత్వం తన వంతు కృషి చేస్తున్నదని, అయితే ప్రజలు కూడా వీటి విషయంలో ఎంతో అప్రమత్తంగా ఉంటూ సైబర్ నేరస్తుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన ఆయన కోరారు. అంతకు ముందుకు శాసన సభ కమిటీ హాల్లో చైర్మన్ మరియు ఆంధప్రదేశ్ శాసనసభ డిప్యూటీ- స్పీకర్ కె. రఘు రామకృష్ణ రాజు అధ్యక్షతన జరిగిన ఆంధప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ- సమావేశంలో శాసన సభ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర, డిప్యుటీ- సెక్రటరీ కె.రాజకుమార్, కమిటీ- సభ్యులు శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ, పల్లా శ్రీనివాసరావు, పి విష్ణు కుమార్ రాజు, గురజాల జగన్మోహన్, హోం శాఖ ప్రిన్సిఫల్ సెక్రటరీ కుమార్ విశ్వజిత్ తదితరులు పాల్గొన్నారు.

# మౌనంగా ఉన్నానని బలహీనుడిగా భావించొద్దు

ఏఎం న్యూస్ / హైదరాబాద్ :
హుజూరాబాద్ నియోజకవర్గ కార్యకర్తలు 20 ఏళ్లుగా తన వెంటే నడుస్తున్నారని, వారికి టికెట్ ఇస్తే సరే.. లేదంటే వార్డు సభ్యుల నుంచి సర్పంచి వరకు, ఎంపీటీసీ నుంచి ఎంపీపీ, జడ్పీటీసీ నుంచి జడ్పీ ఛైర్మన్ పదవుల వరకు అన్ని స్థానాల్లో పోటీ చేసి గెలుస్తామని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మేడ్చల్ మండలం పూడూరులోని ఈటల రాజేందర్ నివాసానికి శనివారం హుజూరాబాద్ నియోజకవర్గ భాజపా నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. పార్టీ పదవుల్లో తమకు అవకాశం ఇవ్వడం లేదని, బండి సంజయ్ వర్గం పట్టించుకోవడం లేదని ఈటలకు ఫిర్యాదు చేశారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ భవితవ్యంపై ఆందోళన వ్యక్తం చేశారు. వారితో సమావేశమైన అనంతరం మీడియాతో ఈటల మాట్లాడారు. తుపాను వచ్చేముందు సముద్రం ప్రశాంతంగా ఉంటుందని, మౌనంగా ఉండేవాడిని బలహీనుడిగా భావించవద్దని అన్నారు. పిచ్చివేషాలు వేస్తే నష్టం ఎవరికో కుట్రలు చేసేవారికే తెలుస్తుందని ఘాటైన వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లో అబద్ధాల పునాదులపై కొందరు బతుకుతున్నారని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటానన్నారు. సర్పంచి అభ్యర్థులకు 'బీ-ఫాం' అవసరం లేదని, తమవాళ్లే పోటీలో ఉంటారని, ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. పది రోజులకోసారి హుజూరాబాద్‌కు వస్తానని, కార్యకర్తలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. శామీర్‌పేట భాజపా అడ్డా అని, తాను భాజపా ఎంపీనని అన్నారు. దక్షిణ భారతదేశంలో మోదీ మొదట ప్రచారం చేసిన గడ్డ ఇదేనని, పార్టీకి ఊపిరి పోసే అడ్డా అని, రేపటి విజయానికి సంకేతమిచ్చే అడ్డా ఇదేనని పేర్కొన్నారు.
సామాజిక మాధ్యమాల్లో ఎవరో శాడిస్టు ఎవరి అండతోనో దుష్ప్రచారం చేస్తున్నారని, రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. తాను శత్రువుతో కొట్లాడతానని, కత్తులు కడుపులో పెట్టుకొని కౌగిలించుకునే విష సంస్కృతి లేదని స్పష్టం చేశారు. తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకోనని, భాజపా అధిష్ఠానానికి ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. పదవుల కోసం ఏనాడూ పార్టీలు మారలేదని, 2021 ఉప ఎన్నికలో కొందరు నాయకులు అమ్ముడుపోయినా హుజూరాబాద్ ప్రజలు తనను గెలిపించారని తెలిపారు. నాడు పార్టీని వీడిన తర్వాత కూడా మాజీ సీఎం కేసీఆర్ తనకు నరకం చూపించారని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఓఆర్ఆర్ వెలుపలికి కాలుష్యకారక పరిశ్రమలు

ఏఎం న్యూస్ / హైదరాబాద్ :
రాజధాని హైదరాబాద్‌లోని కాలుష్యకారక పరిశ్రమలన్నింటినీ ఔటర్ రింగ్ రోడ్డు(ఓఆర్ఆర్) వెలుపలికి తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శనివారం సచివాలయంలో ఆదాయ వనరుల సమీకరణపై జరిగిన మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో మంత్రులు, కమిటీ సభ్యులైన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావులతో కలిసి ఆయన పాల్గొన్నారు. పరిశ్రమల తరలింపునకు సంబంధించి విధివిధానాలను, తుది గడువు తేదీలతో సహా క్యాలెండర్ రూపొందించాలని కమిటీ స్పష్టం చేసింది. గృహనిర్మాణ శాఖ ఆధ్వర్యంలో రాజీవ్ స్వగృహ పథకం కింద వివిధ దశల్లో ఉన్న ఇళ్లు, హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో ఉన్న ఖాళీ స్థలాల విక్రయాలపై మంత్రులు సమీక్షించారు. సామాన్యులు, మధ్య తరగతివర్గాలకు ఇళ్లు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. గత నెల రోజుల్లో వాణిజ్యపన్నుల శాఖలో 1.8%, స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖలో 3.6%, గనుల శాఖలో 7% ఆదాయం పెరుగుదల నమోదైనట్లు అధికారులు నివేదించారు. సీఎస్ కె.రామకృష్ణారావు, వివిధ శాఖల ముఖ్యకార్యదర్శులు, పాల్గొన్నారు.

### భారత్, పాక్ ఘర్షణలో

## 5 జెట్లు కూలాయ్: ట్రంప్

వాషింగ్టన్, దిల్లీ:
భారత్, పాకిస్థాన్ మధ్య మే నెలలో జరిగిన ఘర్షణలో 5 యుద్ధ విమానాలు(ఫైటర్ జెట్లు) కూలిపోయాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. అయితే అవి ఏ దేశానికి సంబంధించినవో స్పష్టంగా వెల్లడించలేదు. శుక్రవారం శ్వేతసౌధంలో రిపబ్లికన్ సెనేటర్లకు విందు ఇచ్చిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ అంశంపై భారత్ వెంటనే స్పందించలేదు. అయితే గతంలోనే విమానాలు కోల్పోయిన విషయాన్ని అంగీకరించింది. ఎన్ని కోల్పోయిందో చెప్పలేదు. 6 యుద్ధ విమానాలను కూల్చామని పాకిస్థాన్ ప్రచారం చేసుకుంది. కానీ ఆధారాలను చూపలేకపోయింది. అప్పట్లోనే పాక్ వాదనను భారత్ ఖండించింది. మరోవైపు ట్రంప్ వ్యాఖ్యలపై పార్లమెంటు సమావేశాల్లో ప్రధాని మోదీ తప్పక సమాధానం చెప్పాలని కాంగ్రెస్ డిమాండు చేసింది. 'మోదీజీ.. ఐదు జెట్లు కూలడంపై అసలు వాస్తవమేమిటి.. నిజమేమిటో తెలుసుకునే హక్కు దేశానికి ఉంది' అని లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ 'ఎక్స్'లో పేర్కొన్నారు. భారత్, పాక్ యుద్ధాన్ని వాణిజ్య ఒప్పందంతో ఆపానంటూ పదే పదే ట్రంప్ చేస్తున్న వాదనలపై మోదీ తప్పకుండా సమాధానం చెప్పాలి' అని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ డిమాండు చేశారు.
డాలర్‌ను ఎదిరిస్తే సుంకాలు తప్పవ్: ట్రంప్
బ్రిక్స్ కూటమిలోని దేశాలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి హెచ్చరించారు. డాలర్ ఆధిపత్యాన్ని కాపాడుకునే లక్ష్యంతో ఈ దేశాల ఉత్పత్తులపై అదనంగా 10 శాతం సుంకాలు విధిస్తామని బెదిరించారు. శుక్రవారం శ్వేతసౌధంలో క్రిప్టో కరెన్సీ చట్టబద్ధతకు సంబంధించిన 'జీనియస్' బిల్లుపై సంతకం చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. బ్రిక్స్ చిన్న సమూహమని, అది వేగంగా పతనమవుతోందని స్పష్టం చేశారు. బ్రిక్స్ దేశాలు డాలర్‌ను, దాని ఆధిపత్యాన్ని, ప్రమాణాన్ని స్వాధీనం చేసుకోవాలని చూస్తున్నాయని, అలాంటి చర్యలను సహించేది లేదని తేల్చి చెప్పారు. అమెరికా కరెన్సీ పతనాన్ని తాను అనుమతించబోనని స్పష్టం చేశారు. తన సుంకాల హెచ్చరిక తర్వాత జరిగిన బ్రిక్స్ సమావేశానికి హాజరు శాతం గణనీయంగా తగ్గిందని పేర్కొన్నారు. వారు సుంకాలను చెల్లించదలుచుకోలేదని, అందుకే సమావేశానికి రావడానికి భయపడ్డారని ఎద్దేవా చేశారు.

## నేడే లాల్ దర్వాజ బోనాలు

ఏఎం న్యూస్ / హైదరాబాద్ :
లాల్‌దర్వాజ బోనాల ఉత్సవాలను ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు నగరవాసులు సిద్ధమయ్యారు. ఆషాడంలో మొదటిగా గోల్కొండ బోనాలు, రెండోది బల్కంపేట ఏల్లమ్మ బోనాలు, ఆ తరువాత సికింద్రాబాద్ ఉజ్జయిని బోనాలు అనంతరం వచ్చే ఆదివారం రోజున లాల్‌దర్వాజ బోనాలు నిర్వహించడం సాంప్రదాయంగా వస్తున్నది. ఈ నేపథ్యంలో నేడు జరిగే లాల్‌దర్వాజ బోనాల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

## మూడు రోజులు భారీ వర్షాలు..

ఏఎం న్యూస్ / హైదరాబాద్ :
బంగాళాఖాతంలో ఏర్పడిన ద్రోణి, ఉపరితల ఆవర్తనం ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. తెలంగాణలో మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ముఖ్యంగా 9జిల్లాల్లో భారీ వర్షాలు, మిగతా జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయని వివరించింది. భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని సూచించింది.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్త అవసరం

**ఏలూరు:**
సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులు అన్నారు. గ్రామాల్లో పారిశుద్ధాన్ని నివారించకపోతే ప్రజలు వ్యాధులబారిన పడాల్సి వస్తుందన్నారు. పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు, ఈవోఆర్‌డీలు గ్రామాల్లో పారిశుధ్యంపై తగిన దృష్టి సారించాలన్నారు. అలాగే పంచాయతీ అధికారులు పారిశుధ్యంపై దృష్టి సారించాలని ఆదేశించారు. డ్రైన్ల నిర్వహణపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం లోపించడానికి పంచాయతీ అధికారులే కారణమన్నారు. ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, నీటిపారుదల శాఖాధికారులు గుత్తేదారులతో పనులను చేయించాలన్నారు. ముఖ్యమంత్రి హామీలకు సంబంధించి ఏ పనులు పెండింగులో ఉన్నాయో తెలియజేస్తే పైఅధికారులతో తాను మాట్లాడి అనుమతులు మంజూరు చేయిస్తానని చెప్పారు.

## కౌలు రైతులపై వివక్ష

## హక్కుల కోసం రైతుల ఆందోళన

**ఏలూరు:**
వ్యవసాయం గిట్టుబాటుకాక, ప్రైవేటు అప్పులతో రుణగ్రస్తులై విధిలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న కౌల్దార్లను అసలు రైతులుగానే గుర్తించట్లేదు. పంటల ఉత్పత్తిలో, ఏపీలో 16 లక్షల మంది కౌలు రైతులుంటారని ప్రభుత్వమే లెక్కలేసింది. 20 లక్షలకు పైమాటేనని రైతుసంఘాలు చెబుతున్నాయి. కౌలు రైతులకు సంస్థాగత పరపతి కల్పించే విషయంలో ప్రభుత్వాల వైఫల్యం ఆనవాయితీగా వస్తుండగా కౌలు రైతులకు బ్యాంక్ రుణాలని ప్రతి ఏటా చెబుతున్నా అమలు కావడం లేదన్నారు. వ్యవసాయంలో మార్కెట్ శక్తుల ఆధిపత్యం పెరగడం, భూసంస్కరణలు జరగకపోవడం వలన ఏపీలో కౌలు రైతుల సంఖ్య నానాటికీ పెరిగిపోతోంది. అంచనా వేసిన మేరకైనా సర్కారు కౌలు రైతులను గుర్తించి బ్యాంకు రుణాలిప్పించిందా అంటే అదీ లేదు. కౌలు రైతులు తమ హక్కుల కోసం దశాబ్దాల తరబడి పోరాడుతున్నారు. తమకు కనీసం సంస్థాగత పరపతి, ప్రభుత్వ పథకాలను వర్తింపజేయాలని కోరుతున్నారు. ప్రభుత్వాల చిన్నచూపునకు బ్యాంకుల సహాయ నిరాకరణ తోడవడంతో వ్యవసాయ పెట్టుబడుల కోసం కౌలు రైతులు పడుతున్న అగచాట్లు పడుతున్నారని కౌలురైతుల సంఘం నాయకుడు శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని చట్టాలు తీసుకుని వచ్చినా తమకు అండగా ఉండడం లేదన్నారు. రైతుల స్థితిగతులపై అధ్యయనం చేసిన జయతిఘోష్, కోనేరు రంగారావు కమిటీలు కౌల్దార్లకు బ్యాంక్ రుణాలిప్పించాలని సిఫారసు చేసినా పెద్దగా ఫలితం లేదు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కౌల్దార్లకు రుణ అర్హత కార్డు జారీకి చట్టం తెచ్చింది. భూయజమానితో సంబంధం లేకుండా రెవెన్యూ అధికారులు గ్రామ సభలు నిర్వహించి కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి. నేటికీ గ్రామాల్లో భూస్వాములు, పెత్తందార్ల ఆధిపత్యం కొనసాగుతున్నందున కౌల్దార్లుగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, పేదలకు కార్డులు రావట్లేదన్నారు. బ్యాంకులు కౌలు రైతుల రుణాలే ఎన్‌పిఏలుగా పేర్కొంటే ప్రభుత్వం కూడా దానిని అంగీకరించడం సరికాదని శ్రీనివాస్ అన్నారు. రుణమాఫీకి సవాలక్ష కొర్రీలు పెట్టింది. వడ్డీ మాఫీ, వడ్డీ రాయితీ పథకాల గురించి చెప్పనవసరం లేదు. ఎల్‌ఇసి లేని వారికి సాగు ధృవీకరణ పత్రాలన్నా పెద్దగా ఉపయోగం లేదు.

## టిటిడి ఇవో పేరుతో నకిలీ ఫేస్‌బుక్ అకౌంట్

తిరుపతి:
ఫేక్ ఫేస్ బుక్ కేటుగాళ్లు. ఇప్పుడు టీటీడీ ఈవో శ్యామలరావు పేరుతో ఫేక్ ఫేస్ బుక్ అకౌంట్ క్రియేట్ చేశారు. ఫేక్ అకౌంట్ నుండి మెసేజ్ లు పంపి డబ్బులు అడుగుతున్నారని... భక్తులు అప్రమత్తంగా ఉండాలని టిటిడి సూచించింది. ఈవో శ్రీ జె. శ్యామలరావు పేరుతో ఫేస్‌బుక్‌లో గుర్తుతెలియని వ్యక్తులు నకిలీ ఖాతాను సృష్టించి, భక్తులకు సందేశాలు పంపుతూ డబ్బులు కావాలని కోరుతున్నారని టీటీడీ దృష్టికి వచ్చిందని... ఇది పూర్తిగా మోసగాళ్ల నకిలీ చర్యగా గుర్తించడం జరిగిందని పేర్కొంది. భక్తులు ఇటువంటి నకిలీ అకౌంట్లకు దూరంగా ఉండాలని టీటీడీ కోరింది. ఎవరికైనా ఇలాంటి సందేహాస్పద సందేశాలు వస్తే వెంటనే టీటీడీ విజిలెన్స్ విభాగానికి చెందిన సెల్ నెం: 9866898630. లేదా టీటీడీ టోల్ ఫ్రీ నెం: 18004254141 కు ఫోన్ చేసి సమాచారం తెలియజేయాలని కోరింది.భక్తులు కేవలం అధికారిక వెబ్‌సైట్, సోషల్ మీడియా అధికారిక ఖాతాల ద్వారా వచ్చే సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని విజ్ఞప్తి చేసింది.

# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన కోట నీలిమ


ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :
తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆత్మాభిమానానికి, సంస్కృతికి ప్రతీకగా నిలిచే బోనాల పండగ సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయంలో, బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో వైభవంగా జరిగిందని పీసీసీ ఉపాధ్యక్షురాలు, సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ తెలిపారు. ఈ సందర్భం గా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ కి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కు మీడియా ద్వారా ప్రత్యేక కృత జ్ఞతలు తెలిపారు బోనాల నేపథ్యంలో బల్కంపేట అమ్మవారిని 7 లక్షల మంది... సికింద్రాబాద్ ఉజ్జయిని మహాకాళి అమ్మవారిని 18 లక్షల మంది.. ఇలామొత్తంగా 25 లక్షల మంది భక్తులు దర్శించుకున్నారని పేర్కొన్నారు. బోనాల విజయవంతానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిబద్ధతతో కృషి చేసిందని చెప్పారు. అటు బల్కంపేట ఎల్లమ్మ దేవస్థానంలో, ఇటు సికింద్రాబాద్ ఉజ్జయిని మహాకాళి ఆలయంలో నెలరోజుల ముందు నుంచే వరుసగా పోలీస్, GHMC శానిటేషన్, ఎలక్ట్రికల్, వాటర్ వర్క్స్ తో సహా అన్ని డిపాఅ సమావేశాల్లో భాగంగా అధికారులకు పలు సూచనలు నేను ఒక భాగమై చేశామన్నారు. ఇంకోవైపు ఆలయ సిబ్బంది, పూజరులు, జోగినిలతో ప్రత్యేకంగా మాట్లాడి పూజ నియమాలు, ఆలయ సంస్కృతి, బోనాల సమర్పణపై కీలక సూచనలు చేశామని పేర్కొన్నారు. అమ్మవార్లకు తొలి బోనం, సీఎం రేవంత్ రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేవాదాయ శాఖ నుంచి ఈ ఉత్సవాల నిర్వహణకు డిప్యూటేషన్ పై దాదాపు 250 మంది అధికారులు వచ్చారని తెలిపారు. మరో వైపు జి హెచ్ ఎం సీ నుంచి శానిటేషన్, వివిధ పనుల నిమిత్తం 500 మందికి పైగా సిబ్బందిని నియమించామని తెలిపారు. ఇంకోవైపు 4,000 మంది పోలీసులతో పటిష్ట భద్రత ఏర్పాటు చేశామన్నారు. 250 మంది సిబ్బందితో వాటర్ వర్క్స్, ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్ నుంచి 100 మంది, ఫైర్ అండ్ సేఫ్టీ నుంచి 25 మంది సిబ్బందిని నియమించామని తెలిపారు. మరోవైపు 3000 మంది స్వచ్ఛందంగా వాలంటీర్లుగా వ్యవహారించారని, 300 మందికి పైగా అన్నదాన కార్యక్రమాలు, 15 మందికి పైగా మెడికల్ క్యాంపులు నిర్వహించారని తెలిపారు. ఈ ఏడాది జోగినులకు కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకున్నామని చెప్పారు.



అమ్మవారి కళ్యాణం, బోనం సమర్పణ విషయంలో జోగినిలకు ఎలాంటి సమస్యలు తలెత్తలేదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 10 లక్షలకు పైగా లడ్డూలు, 7 లక్షలకు పైగా వడ, 11 లక్షలకు పైగా పులిహోర ప్యాకెట్ల విక్రయాలు జరిగా యన్నారు. సామాన్యులకు ఇబ్బంది లేకుండా ఈసారి ఉచితంగా ప్రసాదం పంపిణీ చేశామన్నారు. ఈ ఉత్సవాల నిర్వహణకు ప్రభుత్వం బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో 13 మందితో ట్రస్ట్ బోర్డు, సికింద్రాబాద్ ఉజ్జయిని ఆలయంలో 12 మందితో ఉత్సవ కమిటీని ఏర్పాటు చేసిందన్నారు. వారంతా రాత్రింబవళ్ళు కష్టపడి ఉత్సవాలను విజయవంతం చేశారని పేర్కొన్నారు. భక్తులు ఎలాంటి అసౌకర్యానికి, ఇబ్బందులకు గురికాకుండా ఏర్పాట్లను చేసిన జీహెచ్ఎంసీ, విద్యుత్, దేవాదాయ శాఖ, పోలీస్, ట్రాఫిక్ పోలీస్, ఆర్అండ్బీ, వాటర్ వర్క్స్, సమాచార శాఖ, అగ్నిమాపక శాఖ అధికారులను అభినందించారు. . ఆలయ కమిటీ సభ్యులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. అమ్మవారి ఆశీర్వాదం లేకుండా ఇదంతా సాధ్యం కాదన్నారూ కోట నీలిమ.

## గాంధీ భవన్‌లో బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన జి.సంజయ్ గౌడ్..

ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :



మాజి కార్పొరేటర్,అన్నా అని పిలిస్తే నేనున్నా అని పలికే అన్న, సోషల్ వర్కర్ జి. సంజయ్ గౌడ్ శనివారం దాదాపు 1500 మంది (సీనియర్ నాయకులు కార్యకర్తలు మహిళా నాయకురాళు ,,యూత్) తో వారి తండ్రి మాజి కార్పొరేటర్, జి.మురళి గౌడ్ ( కాంటెస్ట్ డ్ ఎం ఎల్ ఏ అభ్యర్థి)సమక్షం లో వారి నివాసము అయిన వెంకట గిరి ( జూబ్లిహిల్స్ నియోజక వర్గం యూసుఫ్ గూడా డివిజన్ పరిధిలోని) నుండి శ్రీ కృష్ణ నగర్ ప్రధాన రహ దారుల గుండా యూసుఫ్ గూడా బస్తి,డివిజన్ లోని వివిధ కాలనీల నుండి కార్ల, బైక్ లతో బ్యాండ్ తో వారి తల్లి ఆశీర్వాదం తీసుకొని హైదరాబాద్ లోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య కేంద్రం,ఆఫీస్ అయిన గాంధీ భవన్ కు వచ్చి బొమ్మ మహేష్ కుమార్ గౌడ్(తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు)చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పుకొని కాంగ్రెస్ పార్టీ లో చేరారు ఈ కార్య క్రమం లో రాజ్య సభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్,తో పాటు మాజీ క్రికెటర్ కాంటెస్ట్ డ్ ఎం .ఎల్. ఏ. అభ్యర్థి( జూబ్లీహిల్స్) మొహమ్మద్ అజహరుద్దీన్, టి పి. సి .సి .జెనరల్ సెక్రటరీ అసద్ పాల్గొన్నారు ఈ సందర్భం గా సంజయ్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విధి విధానాలు నచ్చి, తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎ,రేవంత్ రెడ్డి పట్టుదలతో చేస్తున్న కార్య క్రమాలు చూసి నేను కూడా వారి బాటలోనే నడవాలని, నా తండ్రి మురళిగౌడ్ ఆశీర్వాదం తీసుకొని కాంగ్రెస్ పార్టీ లో చేరాను అని అన్నారు.

## ఘనంగా హెచ్ఎంఎస్ జనరల్ సెక్రెటరీ రియాజ్ అహ్మద్ జన్మదిన వేడుకలు

ఏఎం న్యూస్ / హైదరాబాద్ :



కామ్రేడ్ రియాజ్ అహ్మద్ జనరల్ సెక్రెటరీ హెచ్ ఎం ఎస్ (JBCCI) మెంబర్ గారి జన్మదిన సందర్భంగా ఏ ఎల్ పి లో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ మెంబర్ గోశిక అశోక్ గారు బ్రాంచ్ సెక్రెటరీ మహేష్ ఫిట్ సెక్రటరీ రేవెల్లి రాజశేఖర్ మరియు ఆర్గనైజేషన్ సెక్రటరీ రంగు అంజి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు నవీన్ హుస్సేన్ శ్రీకాంత్ మరియు సోషల్ మీడియా ఇంచార్జ్ మెరుగబోయిన రవికుమార్ మరియు షిఫ్ట్ ఇంచార్జ్ రానా చరణ్ బ్రాంచ్ కమిటీ సభ్యులు ట్రెజరర్ దస్తగిరి మరియు కిరణ్ ఉప్పు రమేష్ బీరయ్య మరియు హెచ్ఎంఎస్ కార్యకర్తలు శంకర్ రవి సాయి దీపక్ శీను సురేష్ రమేష్ తదితరులు మరియు కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# ఘనంగా నిర్వహించిన బోనాల పండుగ ఉత్సవాలు



## - మోషన్ ఒలింపియాడ్ స్కూల్, చందానగర్

ఏ ఎం న్యూస్, లింగంపల్లి, జూలై 19:
చందానగర్‌లోని మోషన్ ఒలింపియాడ్ స్కూల్ ప్రాంగణంలో శనివారం బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో మరియు సాంస్కృతిక వైభవంతో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే ఈ ఉత్సవంలో విద్యార్థులు పోతురాజు, మహాకాళి వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సంప్రదాయ దుస్తుల్లో పరిమళించిన విద్యార్థుల నృత్యాలు, పాటలు, ఇతర సాంస్కృతిక ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమానికి స్కూల్ ఛైర్మన్ శ్రీ ఉదయ్ రెడ్డి గారు ముఖ్య అతిథి గా విచ్చేశారు, తెలంగాణ లో బోనాల పండుగ యొక్క విశిష్టత గురించి ప్రసంగించారు, పిల్లలను అభినందించారు. స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీ సునీత గారు బోనాల పండుగ గురించి వివరంగా వివరిస్తూ, ఇది మన పూర్వీకుల ఆచారాలను తెలియజేసే గొప్ప వేడుక అని అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులను బహుమతులతో సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హాజరై పిల్లల ప్రతిభను మెచ్చుకున్నారు. బోనాల వేడుకలు స్కూల్ వాతావరణాన్ని ఓ ఆధ్యాత్మిక మహోత్సవంగా మార్చాయి.

# ఎన్నికల కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల అధ్యక్షులు బి. భవాని శంకర్

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :
శ్రీ కృష్ణ నగర్ ( జూబ్లిహిల్స్ నియోజక వర్గం యూసుఫ్ గూడా డివిజన్ పరిధిలోని)లోని శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్ మంత్రివర్గ స్థాపన వేడుకలు వేడుకలను కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా శ్రీ వెంకట్ రెడ్డి (అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్) , కవిత అగర్వాల్( పీడియాట్రిషన్) , తులసి రాజ్ గోకుల్ (హైకోర్టు అడ్వకేట్) , ప్రమోదిని (స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ గైడ్ వింగ్) , అమర జ్యోతి (అసిస్టెంట్ లీడర్ ట్రైనర్ గైడ్ వింగ్) , శ్రీ వెంకట్ (అసిస్టెంట్ లీడర్ ట్రైనర్ స్కౌట్ వింగ్) వారికి భవాని (గ్రూప్ సంస్థల చైర్మన్, మంచి మనసున్న మనిషి,పాఠశాల ప్రెసిడెంట్, బండపల్లి భవాని శంకర్, వారి సతీమణి చైర్మన్ శిరీష శంకర్ తో కలిసి శాలువా తో ఘనంగా సన్మానించారు వచ్చిన అతిథులు ఆద్యంతం వేడుకల్ని తిలకించి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జయంతి వెంకట రామన్,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషా మీనాక్షి , వారి టీచర్స్ తో కలిసి పాఠశాలలో ఎన్నికలు గురించిన కార్య క్రమాన్ని విద్యార్థిని విద్యార్థుల చే నిర్వహించారు స్కూల్ యాజమాన్యం తో కలిసి నిర్వహించిన ఎన్నికలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బాధ్యతలను అప్పగిస్తూ పదవులను కేటాయిస్తూ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ వేడుకలకు విద్యార్థిని విద్యార్థుల తల్లి దండ్రులు విచ్చేసి తమ పిల్లల ప్రతిభను స్వయం గా చూసి మురిసిపోయారు.




## యాదగిరి కొండపైన ఈవో వెంకట్రావు మీడియా సమావేశం

ఏ ఎం న్యూస్, యాదగిరిగుట్ట జులై 19 :



యాదగిరి మాస పత్రికను ఆలయ ఆధ్వర్యంలో త్వరలోనే ఏర్పాటుచేస్తామని ఈఓ వెంకట్రావు ఐ ఏ ఎస్, అన్నారు.వైటీడీ పబ్లికేషన్ ద్వారా ఈ ఆధ్యాత్మిక మాస పత్రికను ప్రచురణ తీసుకువస్తున్నమని మూడు నుంచి నాలుగు కోట్లు విద్యుత్ చార్జీ అవుతున్న నేపథ్యంలో దేవస్థానానికి మైంటెనెయన్స్ తాగుతుందని అన్నారు.గ్రీన్ ఎనర్జీలో భాగంగా నాలుగు మెగా వాట్ల బ్యాటరీ ఎనర్జి, సోలార్ సిస్టమ్ ను తీసుకువస్తున్నాంము సంప్రదాయ ఇంధన శాఖ వారితో సంప్రదించామన్నారు.రూ. ఇరవై కోట్లతో ఏర్పాటు చేస్తాంమన్నారు.ఈ అతిత్వరలో ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఇందుకు ప్రభుత్వానికి ప్రతిపాధనలు పంపిస్తామని రాబోయే రోజుల్లో యాదగిరి టీవీ ఛానల్ ప్రారంభించడం జరుగుతుందని అన్నారు సర్కిల్‌లో విగ్రహాలను ఏర్పాటులో భాగంగా రూ. 3.6 కోట్ల ఖర్చు అవుతుందని ఈ విగ్రహాల ఏర్పాటుకు ఆలయని సహ కరించగలరని అన్నారు లేదంటే ఆలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తామని సుమారు 60అడుగు లతో విగ్రహాలను ఏర్పాటు చేస్తామని ప్రభుత్వ నిర్ణయాలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తామని అన్నారు.

## హనుమాన్ టెంపుల్‌లో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ఆలయ కమిటీ

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



శ్రీ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి, భ్రమరాంబ స్వామి మల్లి కార్జున స్వామి ఆలయ ప్రాంగణంలోనీ ఆషాడం మాసం సందర్భంగా అమ్మవారిని శుక్రవారం రోజున ఆలయ కమిటీ సభ్యుల సూచనల మేరకు భక్తులచే(వందలాది మహిళా భక్తులు) వచ్చిన కూరగాయలను అమ్మవారి ప్రధాన అర్చకులు అయిన ప్రసాద్ శర్మ ఓపికగా అమ్మ వారికి అలంకరించారు హనుమాన్ టెంపుల్ ప్రధాన పంతులు కృష్ణమాచారి, శివాలయం పంతులు నరేందర్‌లు కూడా ప్రసాద్‌శర్మకు శాకాంబరీ అమ్మవారి రూప కల్పనకు సలహాలు ఇచ్చారు శాకాం బరీ అమ్మవారి రూపంలో భక్తులకు శుక్రవారం (18/7/2025) దర్శనమిచ్చారు శాకాం బరీ అలంకారంలో ప్రసాద్‌శర్మకి మురళీధర్ రెడ్డి (జాయింట్ సెక్రటరీ)చొరవ తీసుకొని సహాయపడ్డారు. అమ్మవారి శాకాంబరీ అలంకరణలో భాగమైన కూరగాయలను అన్న ప్రసాదము చేసి ఆలయ ప్రాంగణం లో అన్న దాన కార్య క్రమం శనివారం నిర్వహించాలని కమిటీ సభ్యులు నిర్ణయించారు ఆ ఆలోచనలో భాగమే శనివారం (19/7/2025) కూరగాయలను ఇచ్చిన దాతల సమక్షంలో 600 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈఅన్నదాన కార్యక్రమంలో ఈ.ఎల్. రామయ్య (అధ్యక్షులు), శ్యాం బాబు (ఉపాధ్యక్షుడు), కనకయ్య గౌడ్(ఉపాధ్యక్షుడు),శాసనాల గాలయ్య(జాయింట్ సెక్రటరీ), నారాయణ (కోశాధికారి),సుధాకర్( కమిటీ సభ్యులు) అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసి తాను కూడా ఈ పుణ్య కార్యక్రమంలో పాల్గొన్నారు శంకర్,. ఈ కార్య క్రమంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ప్రార్థన చేసిన జూబ్లిహిల్స్ క్రిస్టియన్ ఫోరమ్ ఫాస్టర్స్ పాల్గొన్న మాగంటి సునీత

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



జూబ్లీహిల్స్ ఎం.ఎల్.ఏ స్వర్గీయ మాగంటి గోపినాథ్ సతీమణి మాగంటి సునీత గోపినాథ్‌ని యూసఫ్ గూడా లోని వారి క్యాంపు కార్యాలయంలో జూబ్లీహిల్స్ క్రిస్టియన్ ఫోరమ్ వారు మర్యాద పూర్వకంగా కలిసి ప్రార్థన చేసారు వారు మాట్లాడుతూ అన్ని వేళల బిఆర్ఎస్ పార్టీకి వెన్నంటే ఉంటామని,కష్టాలను దూరం చేసి ప్రభు మన చెంతనే ఉన్నారని అన్నారు మాగంటి గోపినాథ్ నియోజక వర్గానికి చేసిన పనులు లో ఆయన ఎప్పుడు మాకు కనపడతారని బిషప్ లుఅన్నారు ఈ కార్యక్రమంలో బిషప్ విద్య సాగర్ , బిషప్ యేసు రాజు , బిషప్ ప్రేమ్ సాగర్, రాకేష్ క్రిస్టోఫర్ ఫోరమ్ పాస్టర్లు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు : కార్పొరేటర్ సి ఎన్ రెడ్డి

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్ పరిఆర్ధిలోని హెచ్ ఎఫ్ నగర్ ఫేస్ -2 కమ్యూనిటీ హాల్ లో జరుగుతున్నా రేషన్ కార్డు వెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలించారు కార్పొరేటర్ సి ఎన్ రెడ్డి ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని అన్నారు ముఖ్య మంత్రి నాయకత్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే అర్హులందరికి రేషన్ కార్డులు ఇచ్చే ప్రక్రియకు అడుగులు వేసింది అన్నారు అర్హులైన వారందరికీ అత్యధిక సంఖ్యలో రేషన్ కార్డులను మంజూరు చేస్తారు అని అన్నారు రేషన్ కార్డు కొరకు అప్లికేషన్లు పెట్టుకోని వారు ఎవరైనా ఉంటే వారు కూడా మీసేవ ద్వారా అప్లికేషన్లు పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పౌర సరఫరాల శాఖ అధికారులు , డివిజన్ నాయకులు పాల్గొన్నారు

## ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపిన వి.నవీన్ యాదవ్

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :
తెలంగాణ రాష్ట్రం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఘనం గా నిర్వహించే పండుగ, ఎప్పటినుంచో అనవాయితీ గా వస్తున్న బోనాల పండుగ సందర్భంగా జూబ్లిహిల్స్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాంటెస్ట్ డ్ ఎం ఎల్ ఏ అభ్యర్థి( జూబ్లిహిల్స్ నియోజక వర్గం), అన్నా అని పిలిస్తే నేనున్నా అని పలికే అన్న, నవ నిర్మాణ సంస్థ ఫౌండర్, వి,నవీన్ యాదవ్ జూబ్లిహిల్స్ నియోజక వర్గంలో ని ఏడు డివిజన్ ( 7)ల ప్రజలందరికీ బోనాల పండుగ శుభా కాంక్షలు తెలిపారు

